క్లుప్తంగా

ప్రమాదకరంగా గొయ్యి



సంగెం : మండల కేంద్రంలోని పెద్దవాగు బ్రిడ్జి వద్ద గొయ్యి ఏర్పడి ప్రమాదకరంగా ఉంది. వర్షాలకు గొయ్యి మరింత పెద్దదిగా మారి వాహనచోదకులకు ప్రాణసంకటంగా మారింది. గతంలో ఓ ద్విచక్రవాహనదారుడు పడి గాయాలపాలై మృతి చెందాడు. అయినా అధికారుల్లో స్పందన లేదు. మరింత మంది ప్రాణాలు పోయిన తర్వాతనే పట్టించుకుంటారా అని పలువురు ప్రశ్నిస్తున్నారు.

సంస్కృతులను కాపాడుకోవాలి



ఖానాపురం : గిరిజన సాంప్రదాయ వేషధారణల్లో విద్యార్థులు

ఖానాపురం : సంస్కృతి, సంప్రదాయాలను ప్రతీ ఒక్కరు కాపాడుకోవాలని పాఠశాల డైరెక్టర్ శ్రీనివాసస్వామి అన్నారు. మండలంలోని అశోక్‌నగర్ సైనిక్‌స్కూల్‌లో ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలను చేపట్టారు. విద్యార్థులకు వ్యాసరచన, డ్రాయింగ్, సాంస్కృతిక పోటీలు నిర్వహించగా ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో శ్రీనివాసస్వామి మాట్లాడుతూ ఆదివాసీల హక్కులకు మద్దతు ఇవ్వడానికి, ప్రత్యేక సంస్కృతులను కాపాడుకోవడానికి కలిసికట్టుగా పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఆదివాసీలు ఐక్యంగా ఉంటూ హక్కులను రక్షించుకోవాలన్నారు. కాగా విద్యార్థులు చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, హరికృష్ణ, తిరుపతి, జ్యోతి, సుధాకర్, కృష్ణ, యాదగిరి, రఘు, తదితరులు పాల్గొన్నారు.

శాంతివనంలో 'వృక్షా బంధన్'



చెట్లకు రాఖీ కట్టించి వృక్షాబంధన్ వేడుకలు నిర్వహిస్తున్న రామస్వామి

నర్సంపేట : పట్టణంలోని శాంతివనంలో వృక్షాలకు రక్షాబంధన్ కట్టి వనప్రేమి గోక రామస్వామి మొక్కలపై తనకు ఉన్న అపారమైన ప్రేమను చాటి చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నదమ్ములకు రాఖీ కడితే అక్కాచెల్లెళ్లకు అండగా ఉండి మీకు రక్షణ కల్పిస్తారు కానీ పుట్టిన నాటి నుంచి మిమ్మల్ని తొట్టిలో జోలపాడి నీరు, నిప్పు, నీడ, కలప, ప్రాణవాయువునిచ్చి మీకు నిరంతర సేవలు, రక్షణ నిచ్చే మొక్కలను నమ్ముకుంటే చెట్టు, వృక్షం అయి అన్ని తాను అయి చూసుకుంటుందన్నారు. అన్నదమ్ములు లేని పిల్లలతో నేడు శాంతి వనంలో చెట్లకు రాఖీలు కట్టించి పిల్లలతో, చెట్లతో సంతోషంగా గడిపారు. రామస్వామిని స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు గిరగాని సుదర్శన్‌గౌడ్, బెజ్జంకి ప్రభాకర్, బోయిని వెంకటస్వామి, మొగిలిచర్ల రాములు అభినందించారు.

రుద్రకోటేశ్వరస్వామి ఆలయంలో రక్షాబంధన్



తిరుమల తిరుపతి నుంచి వచ్చిన రాఖీలను భక్తులకు పంచుతున్న అర్చకుడు పంచాక్షరి

రాయపర్తి : మండల కేంద్రంలోని రుద్రకోటేశ్వరస్వామి ఆలయంలో శనివారం రాఖీ పౌర్ణమిని పురస్కరించుకొని భక్తులకు ఆలయ అర్చకుడు మత్తగజం పంచాక్షరి స్వామి ఆధ్వర్యంలో తిరుమల తిరుపతి దేవస్థానం నుంచి దేవాలయానికి వచ్చిన రాఖీలను భక్తులకు అందించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకుడు పంచాక్షరి మాట్లాడుతూ ప్రతీ ఏటా తిరుమల తిరుపతి నుంచి రాఖీలను పంపనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వచ్చిన రాఖీలను భక్తులకు అందించారు.

జాగ్రత్తలతో అధిక దిగుబడులు

- వరి, మొక్కజొన్న, పత్తిలో సస్యరక్షణ చర్యలు
- జేడీఏ అనురాధ సూచనలు



నాటు కోసం సిద్ధంగా ఉన్న వరి



పత్తి పంటను పరిశీలిస్తున్న ఏఈఓ వసంత

నెక్కొండ : ఆశించిన మేరకు వర్షాలు పడకపోవడంతో బావులు, బోర్ల కింద రైతులు వరి నాట్లు వేశారు. చెరువులు నిండకపోవడంతో వరి నార్లు పోసుకుని వర్షాల కోసం రైతులు ఎదురు చూస్తున్నారు. కొందరు రైతులు ఇటీవల పడిన వర్షాలతో నాట్లు వేసుకున్నారు. కాగా నాట్లు వేయని రైతులు వర్షాలు కురిస్తే నాటు వేయడానికి ఆలస్యం అవుతుంది. అందుకు నేరుగా వెదజల్లే పద్ధతితో వరి పంటను పండించుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారిని అనురాధ పలు సూచనలు చేశారు. అంతేకాకుండా ఆరుతడి పంటలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పంటలకు ఆశిస్తున్న తెగుళ్లు, పురుగుల నివారణకు పలు సూచనలు చేశారు.

వరి

నీరు ఆలస్యంగా వచ్చినట్లయితే దీర్ఘకాలిక వరి రకాల వరినాటు వేసుకోవడం ఆలస్యమైన ప్రాంతాల్లో 50 రోజుల వయసు ఉన్న నారు ఆకు చివరలను తుంచి కుదురుకు ఐదు నుంచి ఆరు మొక్కల చొప్పున నాటు వేసుకోవాలి. ఇప్పటి వరకు నారు పోయని రైతులు వర్షాలను సద్వినియోగం చేసుకొని పొలాలను దమ్ము చేసి వరి పంటను నేరుగా విత్తుకోవడం వలన సమయం, పెట్టుబడి ఆదా చేసుకోవచ్చు. 25, 21 రోజుల వయసు ఉన్న మధ్య, స్వల్పకాలిక వరి రకాలను నారు పెట్టుకోవాలి. వరి నాట్లు వేసుకునే వారం రోజుల ముందు ఎకరాకు సరిపోయే నారు మడికి 800 గ్రాముల కార్బోఫ్యూరాన్3 జీ గుళికలను ఇసుకలో కలిపి చల్లాలి. దీంతో పొలంలో పంటను 15 నుంచి 20 రోజుల వరకు కొన్ని రకాల పురుగుల నుంచి కాపాడుకోవచ్చు. నారు పెట్టిన తర్వాత ప్రతి రెండు మీటర్లకు కాలిబాటలను తీయడంతో గాలి, వెలుతురు ప్రసరించడంతో పాటు సుడిదోమ ఉధృతిని నివారించవచ్చు.

మొక్కజొన్న

అధిక వర్షాల వలన మొక్కజొన్న పసుపు రంగుకు మారుతుంది. నీటిని మురుగు కాల్వల ద్వారా బయటికి తీసేయాలి. మొక్కజొన్న శాఖీయ దశలో ఎక్కువగా నీటిని, ప్రత్యుత్పత్తి దశలో నీటి ఎద్దడిని తట్టుకోలేదు. పంటను బోధలు, కాల్వల పద్ధతిలో సాగు చేసుకోవాలి. ముందుగా వేసుకున్న వర్షాధార మొక్కజొన్న పంటలో ఆఖరి అంతర కృషి తర్వాత గొడ్డుచాలు వేసుకున్నట్లయితే తేమ సంరక్షించబడి పంటకు ఎక్కువ కాలం తేమ లభిస్తుంది. పంటలో అక్కడక్కడ కత్తెర పురుగు గమనించాలి. మోకాలు ఎత్తు దశలో ఉన్న పైరులో ఒక కిలో సున్నం, 9 కిలోల ఇసుకను కలిపి సుడులలో వేసి కత్తెర పురుగును నివారించుకోవాలి.

పత్తి

ప్రస్తుతం కురిసిన వర్షాలను ఉపయోగించుకోని వర్షాధార ప్రతి పంటను మొదటి దఫా, రెండవ దఫాపై పాటు నత్రజని, పొటాషియం ఇచ్చే ఎరువులను 20, 40 రోజులలో అందించాలి. ప్రస్తుతం కురిసిన అధిక వర్షాల వలన పత్తిలో వడలు తెగులు ఆశిస్తుంది. నివారణకు వడలు తెగులు సోకిన మొక్కల మొదళ్లు తడిచేలా 3 గ్రాముల కాపర్ ఆక్సీక్లోరైడ్ మందును లీటర్ నీటిలో కలిపి వారం వ్యవధిలో రెండు సార్లు మొక్కల మొదళ్ల చుట్టూ పోయాలి. అధిక వర్షాల మూలంగా పచ్చదోమ బాగా ఉధృతమయ్యే అవకాశం ఉంది. 5 శాతం వేప నూనె, 2 మి.లీ ఫిప్రోనిల్ లేదా ఎసిటామిప్రిడ్ 0.2 ప్రతి లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. రసం పీల్చే పురుగు నివారణకు మెనోక్రోటోపాస్ 1:4 నిష్పత్తి నీటిలో కలిపి 20 రోజులలో, ఇమిడాక్లోప్రిడ్ 1:20 నీటిలో కలిపి 40 , 60 రోజుల వయస్సులో మొక్కలకి బ్రష్ సహాయంతో కాండానికి పూయాలి.

ఆదివాసీల హక్కుల కోసం పోరాడుదాం

- ఆదివాసి తోటి సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు రఘు



అనంతారంలో సంఘం జెండాకు వందనం చేస్తున్న గుర్రం రఘు, తదితరులు



నల్లబెల్లి: జెండా ఆవిష్కరణలో పాల్గొన్న ఆగబోయిన సదానందం

గీసుకొండ: ఆదివాసీల భూములు, అడవులు, హక్కులు కార్పొరేట్ శక్తుల చేతుల్లోకి వెళ్లే ప్రమాదం ఉందని, సంప్రదాయ జీవన విధానాన్ని, ప్రకృతి అరాధనను, భవిష్యత్ తరాల స్వేచ్ఛను కాపాడటానికి పోరాడాలని ఆదివాసీ తోటి సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు గుర్రం రఘు పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని అనంతారంలో తోటి తెగల కాలనీలో ప్రపంచ ఆదివాసీ గిరిజన హక్కుల దినోత్సవం సందర్భంగా సంఘం జెండాను ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడారు. అడవులు, పోడు భూముల నుంచి గిరిజనులను వెళ్లగొట్టడం ఆపాలని, పాలకులు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని అన్నారు. గిరిజనుల్లో తోటి తెగల అభ్యున్నతి కోసం సీఎం రేవంత్‌రెడ్డి పీవీటీజీ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు సోయం సాంబయ్య, నాయకులు గుర్రం దిలీప్, సోయం అరవింద్, చరణ్, అరుణ, సంతోష్, మురళి, హాలియా తదితరులు పాల్గొన్నారు.

కొమురంభీం ఆశయాలను నెరవేర్చాలి

నల్లబెల్లి: ఆదివాసీ పోరాట యోధుడు కొమురం భీం ఆశయసాధన కోసం ప్రతిఒక్కరూ కృషి చేయాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షుడు ఆగబోయిన సదానందం అన్నారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని మండలంలోని గోవిందాపూర్‌లో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సదానందం జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో తుడుందెబ్బ రాష్ట్ర కోశాధికారి కుంజ నారాయణ, నాయకులు ఆగబోయిన నాగరాజు, గెట్టి హరీశ్, జెట్టి రామకృష్ణ, కుంజ నాగభూషణం, కల్తీ సుధాకర్, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

25 ఏళ్లుగా ముస్లిం సోదరుడికి రాఖీ



మహమూద్‌కు రాఖీ కడుతున్న శిరీష

కాజీపేట: అన్న చెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా చెప్పుకునే రాఖీ పౌర్ణమి వేడుకలకు కుల, మతాలతో సంబంధం లేదు. కాజీపేట పట్టణానికి చెందిన మహమూద్ ముస్లిం యువకుడికి శిరీష రెండున్నర దశ్శాలుగా రాఖీని కడుతూ తన సోదరభావాన్ని ప్రకటిస్తుంది. మహమూద్ ఇంటికి సమీపంలో ఉండే సమయంలో రెండు కుటుంబాలు సన్నిహితంగా కలిసిమెలిసి ఉండేవారు. ఆ సన్నిహితత్వంతో శిరీష ఆరేళ్ల వయస్సు నుంచే రాఖీ కట్టడం ప్రారంభించింది. పెళ్లి అయ్యి అత్తగారింటిలో అడుగిడినప్పటికినీ క్రమంతప్పకుండా ప్రతి ఏటా మహమూద్ ఇంటికి వెళ్లి రాఖీ కట్టడం అలవాటుగా మార్చుకుంది. అత్తగారింటి నుంచి తన భర్తతో కలిసివచ్చి మహమూద్‌తో పాటు కుటుంబ సభ్యులకు శనివారం రాఖీ కట్టింది. మహమూద్ ఆడబిడ్డకు చేసే లాంఛనాలను పూర్తి చేసి నూతన వస్త్రాలతో గౌరవంగా పంపించారు.

'సెల్ఫీ విత్ రాఖీ'కి అపూర్వ స్పందన



అన్నయ్యను ఆశీర్వదిస్తున్న చెల్లె అన్విత



అన్న రాకేశ్‌కు రాఖీ కడుతున్న సోదరి



తమ్ముడికి రాఖీ కడుతున్న అక్క అవంతికరావు



సోదరుడికి రాఖీ కడుతున్న జడల నిత్యశ్రీ



సోదరుడు రాంచరణ్‌కు రాఖీ కడుతున్న తనస్య



తమ్ముడికి రాఖీ కడుతున్న అక్క పర్ణిక

ఘనంగా 'జంధ్యాల పౌర్ణమి' వేడుకలు



నర్సంపేట : ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న వేద పండింతులు ప్రదీప్



వర్ధన్నపేట : కొత్త జంజిరాలు వేసుకుంటున్న పద్మశాలిలు

నర్సంపేట : స్థానిక పద్మశాలి గార్డెన్‌లో అఖిల భారత పద్మశాలి సంఘం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో జంధ్యాల పౌర్ణమి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. పద్మశాలి ఆరాధ్యదైవమైన భక్త మార్కండేయను వేదపండితులు ప్రదీప్ సమక్షంలో కొత్త జంజిరాలకు పసుపు, కుంకుమలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కులబాంధవులకు జంజిరాన్ని వేదపండితులు ప్రవీణ్‌చేత వేయించారు. కార్యక్రమంలో అఖిల భారత పద్మశాలి సంఘం నర్సంపేట పట్టణ కమిటీ అధ్యక్షుడు గాజుల సాంబయ్య, ప్రధాన కార్యదర్శి బాల్నె జగన్, టీపీసీసీ సభ్యుడు పెండెం రామానంద్, వరంగల్ జిల్లా సోషల్ మీడియా ఇన్‌చార్జ్ రాంపెల్లి లింగమూర్తి, భాస్కర్, పరమేశ్వర్, రవీందర్, రాజు, సదానందం, బాలింగం, భిక్షపతి పాల్గొన్నారు.

వర్ధన్నపేట : స్థానిక సీతారామచంద్రస్వామి ఆలయంలో శనివారం పద్మశాలి కులస్తుల ఆధ్వర్యంలో జంధ్యాల పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాత జంజిరాన్ని తీసి పాత కష్టాలు, అడ్డంకులు, కొత్త ఉత్సాహం, శ్రేయస్సు పొందాలని కొత్తదాన్ని వేసుకుంటారని కుల పెద్దలు తెలిపారు.

న్యూ శాయంపేటను అభివృద్ధి చేస్తా



అంతర్గత రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

- ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

హన్మకొండ: గ్రామీణ వాతావరణంతో అభివృద్ధికి నోచుకోని న్యూశాయంపేటను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. వరంగల్ మహానగర పాలక సంస్థ 31వ డివిజన్ పరిధి హనుమకొండ న్యూశాయంపేటలో రైల్వేగేట్ నుంచి పోచమ్మ ఆలయం వరకు రూ.90.50 లక్షల వ్యయంతో నిర్మించనున్న అంతర్గత రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్‌పాయితో కలిసి ఎమ్మెల్యే శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అభివృద్ధి జరగగా, మళ్లీ ఇప్పుడు ప్రజా ప్రభుత్వంలో జరుగుతోందన్నారు. శాయంపేట పోచమ్మ ఉత్సవాలకు ప్రత్యేక విశిష్టత ఉందని, ఉత్సవాల సమయంలో భక్తులకు అసౌకర్యాలు కలుగకుండా చూస్తానని చెప్పారు. ఉత్సవాలకు ముందుగా నిర్ణీత సమయంలో పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ మామిండ్ల రాజు, కాంగ్రెస్ నాయకులు సురేందర్, రమేష్, కృష్ణ, రవీందర్, సతీష్, అంకేశ్వర్ సురేందర్, యాదగిరి పాల్గొన్నారు.

ఊరూరా రాఖీ పండుగ సంబురాలు

సాక్షి, నెట్‌వర్క్ : నర్సంపేట, నెక్కొండ, ఖానాపురం, నల్లబెల్లి, దుగ్గొండి, రాయపర్తి మండలాల్లోని ఆయా గ్రామాల్లో రాఖీ పౌర్ణమి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. అక్కాచెల్లెళ్లు తమ అన్నలు, తమ్ముళ్లకు రాఖీలు కట్టడానికి రావడంతో రవాణా వ్యవస్థ కిక్కిరిసిపోయింది. రాఖీ దుకాణాలు, స్వీట్ షాపుల వ ద్ద జనం భారీగా క్యూలు కట్టారు. అన్నలు, తమ్ముళ్లకు అక్కలు, చెల్లెలు రాఖీ కట్టి స్వీట్లను తినిపించారు. సోదరులు సోదరీమణులకు డబ్బులతో పాటు బట్టలు అందజేసి ఆశీర్వదించారు. దుగ్గొండి మండలం నాచినపల్లి గ్రామం హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో ఆ సంస్థ బాధ్యులు ఇంటింటికి తిరుగుతూ టీటీడీ నుంచి వచ్చిన రాఖీలను కట్టారు.



దుగ్గొండి: నాచినపల్లిలో ఇంటింటికి వెళ్లి రాఖీలు కడుతున్న హిందూ ధర్మ ప్రచార పరిషత్ బాధ్యులు



సోదరుడికి రాఖీ కడుతున్న నర్సంపేట ఎమ్మెల్యే కూతురు అనన్యరెడ్డి



నెక్కొండ : ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి రాఖీ కడుతున్న కవిత



నెక్కొండ: అన్నకు రాఖీలు కడుతున్న చెల్లెళ్లు



నర్సంపేట రూరల్ : తమ్ముడికి రాఖీ కట్టి స్వీట్ తినిపిస్తున్న అక్కలు



ఖానాపురం : తమ్ముళ్లకు రాఖీ కడుతున్న శరణ్యప్రియ



రాయపర్తి : అన్నకు రాఖీ కడుతున్న సోదరి



నల్లబెల్లి: మాజీ ఎంపీటీసీ దేవు నాయక్‌కు రాఖీ కడుతున్న పెద్ది స్వప్న



ఖానాపురం : తమ్ముళ్లకు రాఖీ కడుతున్న సోదరి

కాజీపేట చౌరస్తాలో తరచూ ట్రాఫిక్ జామ్



కాజీపేట చౌరస్తాలో స్తంభించిన ట్రాఫిక్

కాజీపేట: కాజీపేట చౌరస్తాలో శనివారం పలుమార్లు ట్రాఫిక్ స్తంభించింది. రాఖీ పౌర్ణమి కావడంతో తోబుట్టువులకు రాఖీలు కట్టడం కోసం వేలాది మంది చౌరస్తా మీదుగా వివిధ వాహనాల్లో రాకపోకలు సాగించారు. దాంతో సిగ్నల్ పాయింట్ వద్ద రహదారికి ఇరువైపులా ట్రాఫిక్ నిలిచిపోయింది. ఇటు ఫాతిమానగర్ బ్రిడ్జి, అటు కడిపికొండ క్రాస్ రోడ్డు వరకు వాహనాలు నిలిచిపోయాయి. ఒకసారి సిగ్నల్ పడి వాహనాలు ఆగితే ఆగిన వాహనాలు సిగ్నల్ దాటడానికి మూడుసార్లు సిగ్నల్ పడడం కోసం వేచి ఉండాల్సిన పరిస్థితి తలెత్తింది. ఈ క్రమంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ వెంకన్న చర్యలు చేపట్టారు. అదనంగా ట్రాఫిక్ సిబ్బందిని నియమించి వాహనదారులకు ఇబ్బందులు కలుగకుండా చూశారు.

వైభవంగా విగ్రహాల ప్రతిష్ఠాపన

ఐనవోలు : మండలంలోని ఒంటిమామిడిపల్లిలో శనివారం ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠాపనతో పాటు పోచమ్మతల్లి విగ్రహ పునఃప్రతిష్ఠాపన శనివారం వైభవంగా జరిగింది. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుతో పాటు వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే అరూరి రమేశ్, ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.



విగ్రహ ప్రతిష్ఠాపనలో పాల్గొన్న మాజీ మంత్రి దయాకర్‌రావు, మాజీ ఎమ్మెల్యే రమేశ్

ఘనంగా యువజన కాంగ్రెస్ దినోత్సవం



పండ్లు పంపిణీ చేస్తున్న నాగరాజు

శాయంపేట : మండల కేంద్రంలో శనివారం యువజన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సాదు నాగరాజు ఆధ్వర్యంలో యువజన కాంగ్రెస్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పార్టీ జెండా ఆవిష్కరించి స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పీటర్, క్రాంతి, రాకేష్, నాగరాజు, యశ్వంత్, సన్ని, బన్ని, సీనియర్ నాయకులు రవీందర్, రవి, రవిపాల్ తదితరులు పాల్గొన్నారు.